www.prepp.in

Prepp
Your Personal Exams Guide

Language Code : **18**

इस पुस्तिका में **20** मुद्रित पृष्ठ हैं।
This booklet contains **20** Printed pages.

# SAS-24-I

**प्रश्न-पत्र-I / PAPER-I**

**तेलुगू भाषा परिशिष्ट**

**Telugu Language Supplement**

**भाग-IV & V / PART-IV & V**

**मुख्य परीक्षा पुस्तिका संख्या / Main Test Booklet No.**

**मुख्य परीक्षा पुस्तिका कोड / Main Test Booklet Code**

**J**

**इस परीक्षा पुस्तिका को तब तक न खोलें जब तक कहा न जाए।**
**Do not open this Test Booklet until you are asked to do so.**
**इस परीक्षा पुस्तिका के पिछले आवरण (पृष्ठ 19 व 20) पर दिए निर्देशों को ध्यान से पढ़ें।**
**Read carefully the Instructions on the Back Cover (Page 19 & 20) of this Test Booklet.**

**तेलुगू में निर्देशों के लिए इस पुस्तिका का पृष्ठ 2 देखें। / FOR INSTRUCTIONS IN TELUGU SEE PAGE 2 OF THIS BOOKLET.**

## परीक्षार्थियों के लिए निर्देश

1. यह पुस्तिका मुख्य परीक्षा पुस्तिका की एक परिशिष्ट है, उन परीक्षार्थियों के लिए जो **या** तो भाग IV (भाषा I) **या** भाग V (भाषा II) **तेलुगू** भाषा में देना चाहते हैं, लेकिन **दोनों नहीं**।
2. परीक्षार्थी भाग I एवं भाग II **या** III के उत्तर मुख्य परीक्षा पुस्तिका से दें और भाग IV व V के उत्तर उनके द्वारा चुनी भाषाओं से।
3. अंग्रेज़ी व हिन्दी भाषा पर प्रश्न मुख्य परीक्षा पुस्तिका में भाग IV व भाग V के अन्तर्गत दिए गए हैं। भाषा परिशिष्टों को आप अलग से माँग सकते हैं।
4. इस पृष्ठ पर विवरण अंकित करने एवं उत्तर पत्र पर निशान लगाने के लिए **केवल काले/नीले बॉल पॉइंट पेन** का प्रयोग करें।
5. इस भाषा पुस्तिका का **संकेत** है **J**। यह सुनिश्चित कर लें कि इस भाषा परिशिष्ट पुस्तिका का संकेत, उत्तर पत्र के **पृष्ठ-2** एवं मुख्य परीक्षा पुस्तिका पर छपे संकेत से मिलता है। अगर यह भिन्न हो, तो परीक्षार्थी दूसरी भाषा परिशिष्ट परीक्षा पुस्तिका लेने के लिए निरीक्षक को तुरन्त अवगत कराएँ।
6. इस परीक्षा पुस्तिका में **दो** भाग IV और V हैं, जिनमें **60** वस्तुनिष्ठ प्रश्न हैं, जो प्रत्येक 1 अंक का है :
   - भाग-IV : भाषा-I (तेलुगू) (प्र. 91 से प्र. 120)
   - भाग-V : भाषा-II (तेलुगू) (प्र. 121 से प्र. 150)
7. भाग-IV में भाषा-I के लिए 30 प्रश्न और भाग-V में भाषा-II के लिए 30 प्रश्न दिए गए हैं। इस परीक्षा पुस्तिका में केवल तेलुगू भाषा से संबंधित प्रश्न दिए गए हैं। **यदि भाषा-I और/या भाषा-II में आपके द्वारा चुनी गई भाषा(एँ) तेलुगू के अलावा है तो कृपया उस भाषा वाली परीक्षा पुस्तिका माँग लीजिए। जिन भाषाओं के प्रश्नों के उत्तर आप दे रहे हैं वह आवेदन पत्र में चुनी गई भाषाओं से अवश्य मेल खानी चाहिए।**
8. **परीक्षार्थी भाग-V (भाषा-II) के लिए, भाषा सूची से ऐसी भाषा चुनें जो उनके द्वारा भाषा-I (भाग-IV) में चुनी गई भाषा से भिन्न हो।**
9. रफ कार्य परीक्षा पुस्तिका में इस प्रयोजन के लिए दी गई खाली जगह पर ही करें।
10. सभी उत्तर केवल OMR उत्तर पत्र पर ही अंकित करें। अपने उत्तर ध्यानपूर्वक अंकित करें। उत्तर बदलने हेतु श्वेत रंजक का प्रयोग निषिद्ध है।

## INSTRUCTIONS FOR CANDIDATES

1. This booklet is a supplement to the Main Test Booklet for those candidates who wish to answer **EITHER** Part IV (Language I) **OR** Part V (Language II) in **TELUGU** language, but **NOT BOTH**.
2. Candidates are required to answer Part I and Part II **OR** III from the Main Test Booklet and Parts IV and V from the languages chosen by them.
3. Questions on English and Hindi languages for Part IV and Part V have been given in the Main Test Booklet. Language Supplements can be asked for separately.
4. Use **Black/Blue Ball Point Pen only** for writing particulars on this page/ marking responses in the Answer Sheet.
5. The CODE for this Language Booklet is **J**. Make sure that the CODE printed on **Side-2** of the Answer Sheet and on your Main Test Booklet is the same as that on this Language Supplement Test Booklet. In case of discrepancy, the candidate should immediately report the matter to the Invigilator for replacement of the Language Supplement Test Booklet.
6. This Test Booklet has **two** Parts, IV and V, consisting of **60** Objective Type Questions, each carrying 1 mark :
   - Part-IV : Language-I (Telugu) (Q. 91 to Q. 120)
   - Part-V : Language-II (Telugu) (Q. 121 to Q. 150)
7. Part-IV contains 30 questions for Language-I and Part-V contains 30 questions for Language-II. In this Test Booklet, only questions pertaining to Telugu language have been given. **In case the language/s you have opted for as Language-I and/or Language-II is a Language other than Telugu, please ask for a Test Booklet that contains questions on that language. The language being answered must tally with the languages opted for in your Application Form.**
8. **Candidates are required to attempt questions in Part-V (Language-II) in a language other than the one chosen as Language-I (in Part-IV) from the list of languages.**
9. Rough work should be done only in the space provided in the Test Booklet for the same.
10. The answers are to be recorded on the OMR Answer Sheet only. Mark your responses carefully. No whitener is allowed for changing answers.

परीक्षार्थी का नाम (बड़े अक्षरों में) : ______
Name of the Candidate (in Capitals) :

अनुक्रमांक : (अंकों में) / Roll Number : in figures ______
: शब्दों में / in words ______

परीक्षा केन्द्र (बड़े अक्षरों में) : ______
Centre of Examination (in Capitals) :

परीक्षार्थी के हस्ताक्षर : ______ निरीक्षक के हस्ताक्षर : ______
Candidate's Signature : Invigilator's Signature :

Facsimile Signature Stamp of
Centre Superintendent : ______

www.prepp.in

Prepp
Your Personal Exams Guide

Language Code : **18**

# SAS-24-I

పరీక్ష పుస్తక సంకేతం

**J**

ఈ చిన్న పుస్తకములో 20 పుటలు కలవు.

ప్రశ్న పత్రం–I

**తెలుగు భాష సప్లిమెంట్**

**భాగము IV మరియు V**

**మిమ్మల్ని ఈ చిన్న పుస్తకము తెరపమని చెప్పే వరకు తెరపవద్దు.**

**ఈ పరీక్ష చిన్న పుస్తకము వెనక పేజీ (19 మరియు 20)లో ఇచ్చిన సూచనలను జాగ్రత్తగా చదవండి.**

**పరీక్షార్థులకు సూచనలు :**

1. ఏ పరీక్షార్థి భాగము IV (భాష I) లేక భాగము V (భాష II), తెలుగు భాషలో ఇవ్వదలచినారో కానీ రెండిటిలోనూ కాదో వారి కొరకు ఈ చిన్న పుస్తకము ముఖ్య పరీక్ష చిన్న పుస్తకము యొక్క ఒక భాగము.
2. పరీక్షార్థి భాగము I మరియు భాగము II లేక III లకు సమాధానములను ముఖ్య పరీక్ష పుస్తకము నుంచి మరియు భాగము IV మరియు V ల సమాధానములను వారు ఎంపిక చేసుకొన్న భాషలో ఇవ్వాలి.
3. ఇంగ్లీషు మరియు హిందీ భాషల్లో ప్రశ్నలు ముఖ్య పరీక్ష పుస్తకములో భాగము IV మరియు భాగము V లో ఇవ్వబడినవి. భాష సప్లిమెంటును వేరుగా అడిగి తీసుకొనవచ్చును.
4. ఈ పేజీలో వివరణ ఇచ్చినపుడు మరియు జవాబు గుర్తు పెట్టినపుడు, తప్పక కేవలం **నలుపు/నీలం రంగు గల బాల్ పాయింటు పెన్నును** మాత్రమే ఉపయోగించాలి.
5. ఈ భాష పుస్తక సంకేత **J**. జవాబు పత్రాలలో **సైడ్–2** పేజీలో కూడా ఈ సంకేతం, ఉన్నదో లేదో సరిచూడండి. మరియు పరీక్ష పుస్తక సంఖ్య, జవాబు పత్రాలలో గల పరీక్ష పుస్తక సంఖ్య సరిచూడండి. తేడా ఉన్నట్లయిన వెంటనే పరీక్షాధికారికి ఫిర్యాదు చేయండి. ప్రశ్న పత్రాలను, జవాబు పత్రాలను మార్పు చేయించు కొనడం తప్పనిసరి.
6. ఈ ప్రశ్న పత్రములో రెండు భాగాలు, IV మరియు V ఇందులో విషయాశ్రయ రకం (అబ్జెక్టివ్ టైప్) **60** ప్రశ్నలున్నాయి. ప్రతి ప్రశ్నకు **1** మార్కు కేటాయించడమైనది :

   **భాగం–IV : భాష I – (తెలుగు)** (ప్రశ్న 91 నుండి ప్రశ్న 120 వరకు)

   **భాగం–V : భాష II – (తెలుగు)** (ప్రశ్న 121 నుండి ప్రశ్న 150 వరకు)
7. భాగం–IV భాష I లో 30 ప్రశ్నలు మరియు భాగం V భాష II లో 30 ప్రశ్నలు కలవు. ఈ పరీక్ష పుస్తకములో తెలుగు భాషకు సంబంధించిన ప్రశ్నలు మాత్రమే ఇవ్వబడినవి. **మీరు ఎంపిక చేసుకొన్న భాషలలో, భాష I మరియు/లేక భాష II భాష తెలుగు భాష కన్నా వేరైనది అయితే, దయచేసి ఆ భాషలో ప్రశ్నలు గల పరీక్ష పుస్తకము కొరకు అడిగి తీసుకోండి. మీరు జవాబు వ్రాసిన భాష మరియు అప్లికేషను ఫార్మ్‌లో ఎంపిక చేసుకొన్న భాష ఒకటే అయి ఉండాలి.**
8. **పరీక్షార్థి భాగము V (భాష II) లోని ప్రశ్నలును (భాగము IV లో) ఎంపిక చేసుకొన్న భాష I (భాగము IV లో) భాషల జాబితాలో గల భాష కన్నా భిన్నమైనదిగా ఉండవలెను.**
9. చిత్తు పని (రఫ్ వర్కును) పరీక్ష పుస్తకములో దాని కొరకు కేటాయింపబడిన స్థలములోనే చేయవలెను.
10. జవాబులు OMR జవాబు పుస్తకములోనే వ్రాయవలెను. మీ జవాబులను జాగ్రత్తగా గుర్తించండి. జవాబులను మార్చుటకు వైట్నర్ వాడుట నిషేధము.

పరీక్షార్థి పేరు (పూర్తిగా పెద్ద అక్షరాలలో) : ____________________

పరీక్షార్థి క్రమ సంఖ్య : (అంకెలలో) ____________________

: (అక్షరాలలో) ____________________

పరీక్షా కేంద్రం పేరు (పూర్తిగా పెద్ద అక్షరాలలో) : ____________________

పరీక్షార్థి చేవ్రాలు (సంతకం) ____________ పర్యవేక్షకుని చేవ్రాలు (సంతకం) ____________

Facsimile signature stamp of
Centre Superintendent ____________________

**అభ్యర్థులు తెలుగును భాష–I గా ఎంచుకుని వున్నట్లయితే భాగము–IV లోని (ప్రశ్న సంఖ్య 91 - 120 లకు) సమాధానాలు రాయాలి.**

Candidates should attempt the questions from **Part-IV (Q.No. 91-120)**, if they have opted **TELUGU** as **Language-I** only.

# PART-IV
## LANGUAGE-I
## Telugu

**అభ్యర్థులు తెలుగును భాష-I గా ఎంచుకుని వున్నట్లయితే భాగము-IV లోని (ప్రశ్న సంఖ్య 91 - 120 లకు) సమాధానాలు రాయాలి.**

**సూచన : ఈ క్రింది ఇవ్వబడిన వ్యాస భాగమును చదివి 91 నుండి 99 వరకు గల ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

"ఇంతవరకూ ప్రపంచంలో అవతరించిన పరిపూర్ణ వృక్ష శాస్త్రవేత్తల్లో అద్వితీయుడు" అని సమకాలికుల మెప్పు పొందిన లినేయస్ 1707లో మే 23న పుట్టాడు. పుట్టింది, స్వీడన్ దక్షిణ ప్రాంతంలో రషుత్ అనే గ్రామంలో. అతని తండ్రి అక్కడ చర్చిలో ఒక చిన్న ఉద్యోగి (క్యురేట్). 1709లో స్టెన్ బ్రోహోల్ట్ గ్రామానికి ఆయన పాస్టర్‌గా నియమితుడైనప్పుడు కుటుంబం అక్కడికి తరలింది. ఆ గ్రామంలో ఆయిన చక్కటి తోట ఒకటి పెంచాడు. కార్ల్ ఆ తోటలో ఆడుకొంటూ పువ్వులమీద ప్రేమ పెంచుకొన్నాడు. ఆ ఊళ్లోనే బళ్లో చేరాడు. తరవాత 1727లో వైద్యవిద్య అభ్యసించడానికి లుండ్ విశ్వవిద్యాలయంలో చేరాడు. మరుసటి సంవత్సరం ఉప్పసలా విశ్వవిద్యాలయానికి మారాడు. అక్కడ చదువుకునే రోజుల్లో కార్ల్ ఎంతో దారిద్ర్యం అనుభవించాడు. తరవాత అధికారుల సానుభూతి, సహాయం పొందాడు. ఆ రోజుల్లో విశ్వవిద్యాలయాల్లో తరగతుల్లో బోధన ఎక్కువగా ఉండేది కాదు. మంచి గ్రంథాలయాలు మాత్రం ఉండేవి. వాటిని ఉపయోగించుకొని కార్ల్ తనకు తానే గురువై అభ్యుదయం సాధించాడు.

1729లో పెట్రుస్ ఆర్టెడి (1705–35) అనే సహవిద్యార్థితో కార్ల్‌కు పరిచయం అయింది. పెట్రుస్‌కు, కార్ల్‌కు అభిరుచులు సమానమైనవే. కాని ఇద్దరితత్వాలూ వేరు వేరు.

1732లో కార్ల్ లినేయస్‌కు అపురూపమైన అవకాశం ఒకటి లభించింది. లాప్‌లాండ్ అడవుల్లోకి వెళ్లాడు. అక్కడి వృక్షజాలమంతా సర్వే చేశాడు. 1737లో అతను ప్రచురించిన 'ఫ్లోరా లాపోనికా' అన్న గ్రంథానికి ముడిసరుకు దొరికింది ఆ సర్వేలోనే.

1735లో లినేయస్ స్వీడన్ నుంచి హాలండ్ వెళ్లాడు. హార్డర్ విచ్క్ విశ్వవిద్యాలయంలో వైద్యపట్టం పొందాడు. అక్కణ్ణించి లేడెన్ వెళ్లినప్పుడు ప్రముఖ డచ్ విద్వాంసుడు జె. ఎఫ్. గ్రానోవియస్ (1686–1762) తోను, ఐజాక్ లాసన్‌తోను, పరిచయం కలిగింది. ఆ ఇద్దరు మిత్రులే లినేయస్ రాసిన 'సిస్టమా నాచురా' (1735) అనే గ్రంథం సొంత ఖర్చుతో ప్రచురించారు.

తరవాత లినేయస్ ఒక పెద్ద వడ్డీ వ్యాపారస్తుడికి సొంత వైద్యుడుగాను, ఆయన తోటలకు పర్యవేక్షకుడుగాను నియమితుడైనాడు. ఈలోగా పెట్రుస్ ఆర్టెడి కూడా హాలండ్ వచ్చి చేపల గురించి పరిశోధన కొనసాగించాడు. కాని ప్రమాదవశాత్తు ఒక రాత్రి పూట కాలువ లోపడి మునిగిపోయాడు. ఈ దుస్సంఘటన మూలంగా వైజ్ఞానిక ప్రపంచం 18వ శతాబ్దికే తలమానికం కాగల జంతుశాస్త్రవేత్తను కోల్పోయింది. అయితే ఉప్పసలాలో ఉండగా జరిగిన ఒప్పందాన్ని అనుసరించి, లినేయస్ ఆర్టెడి చేపల గురించి రాసిన గ్రంథం 1738లో ప్రచురించాడు. గ్రంథం పేరు Ichthyologia. అలాగే ప్రపంచంలో అప్పటికి తెలిసిన జీవజాల మంతటినీ వర్గీకరించి ఒక పట్టిక తయారు చెయ్యాలనుకున్నాడు. 1758 నాటికి లినేయస్ అదికూడా నెరవేర్చాడు.

హాలండ్‌లో ఉండగా లినేయస్ 1735లో సిస్టమా నాచురా, 1736లో ఫండమెంటా బొటానికా, 1737లో జెనీరా ప్లాంటారం, ఫ్లారా లాపొనికా, 1738లో హార్టస్ క్లిఫొర్టియానస్, క్లాసస్ ఫ్లాంటారం అనే గ్రంథాలు ప్రచురించాడు. 1738లో స్వీడన్‌కు తిరిగివచ్చాడు. అప్పటినుంచి 1741 దాకా వైద్యవృత్తిలో ఉన్నాడు. 1741 లో ఒక మిత్రుడి పలుకుబడి ఉపయోగించుకొని ఉప్పసలా విశ్వవిద్యాలయంలో ప్రాచార్యపదవి (ప్రొఫెసర్ షిప్) సంపాదించాడు. తన లక్ష్యం సాధించుకొన్నాడు.

మరుసటి ఏడాది, ఆ విశ్వవిద్యాలయంలోనే వృక్షశాస్త్ర ప్రాచార్యుడుగా ఉన్నాయనకి తన పదవి బదలాయించి ఆయన పదవి తాను స్వీకరించాడు.

1740–70 మధ్యకాలం లినేయస్ జీవితంలో గొప్పకాలం. బోధనలో ఎంతగానో పరిశ్రమించాడు. పరిశీలనార్థం దేశమంతటా పర్యటించాడు. ఫ్లోరా సుయేసికా (1745), ఫానా సుయేసికా (1746), ఫిలసాఫియా బొటానికా (1751), స్పీషీస్ ప్లాంటారం (1753), సిస్టమా నాచురా (పన్నెండో కూర్పు, 1758–59), అసంఖ్యాకమైన పరిశోధన వ్యాసాలు, ఇతర రచనలూ ప్రచురించాడు. విజయపరంపర సాధించాడు. 1772 నాటికి ఆయన ఆరోగ్యం దెబ్బతింది. అయినా డెబ్బయ్యో ఏడువరకూ జీవించాడు. 1778లో జనవరి 10న చనిపోయాడు. ఆయన పోయిన తరవాత అయిదేళ్ళకి ఒక్కగానొక్క కొడుకూ చనిపోయాడు. కొంతకాలానికి, లినేయస్ పరిశీలనార్థం సేకరించిన నమూనాలన్నీ ఆయన భార్య స్మిత్ అనే ఇంగ్లీషువాడికి అమ్మేసింది. వాటిలో భూతత్వశాస్త్ర (జియలాజికల్) పరిశోధనకు సంబంధించిన నమూనాలు మట్టుకు అమ్మేసి తక్కినవే ఆయన పదిలపరుచుకున్నాడు. స్మిత్ గతించిన తరవాత వృక్ష జంతుశాస్త్ర సంబంధమైన నమూనాలను లండన్‌లో ఉన్న లినేయస్ సొసైటీ, ఆయన భార్య దగ్గరినించి కొనుక్కుంది.

కార్ల్ లినేయస్ అధికారికమైన రచనలవల్లా ప్రోత్సాహకాకరమైన అధ్యాపనంవల్లా చిరస్మరణీయుడైనాడు. ఆయన దగ్గర చదువుకోడానికి దేశవిదేశాల నుంచి విద్యార్థులు వచ్చేవారు. ఆయన సిద్ధాంతాలూ, ఉపదేశాలూ ఒంటి బట్టించుకొని తిరిగి వెళ్ళి తమ తమ విద్యార్థులను ఉత్తేజితులను చేసేవారు. 1753లో ఆయన ప్రచురించిన స్పీషీస్, ప్లాంటారం అంతర్జాతీయ స్థాయిలో ప్రామాణిక వృక్షనామ విధానం (బొటానికల్ నామెన్ క్లేచర్) ప్రారంభం కావడానికి 1905లో ఆమోదం పొందింది. అందరికీ శిరోధార్యమైంది. ఆయన నామవిధానంలో ఉన్న సౌకర్యం ఏమిటంటే అప్పటికి తెలిసిన వృక్షజాలమంతకూ లినేయస్ ద్వినామ పద్ధతి (బైనామియల్ సిస్టం) ప్రవేశపెట్టాడు. ఆ గ్రంథంతో బాటు ఆయన ఇతర గ్రంథాలు కూడా పరామర్శ గ్రంథాలుగా శాశ్వత ప్రాముఖ్యం గడించుకొన్నాయి.

**91.** ప్రామాణిక వృక్షనామ విధానం ఆమోదం పొందిన సంవత్సరం :

(1) 1753 (2) 1751 (3) 1772 (4) 1905

**92.** లాప్‌లాండ్ అడవుల్లోకి లినేయస్ వెళ్ళింది :

(1) 1732 (2) 1729 (3) 1727 (4) 1709

**93.** పెట్రుస్ అర్టెడితో పరిచయమైన సంవత్సరం :

(1) 1732 (2) 1735 (3) 1738 (4) 1729

**94.** 1751లో వెలువడిన గ్రంథం :

(1) ఫానా సుయేసికా (2) ఫిలసాఫియా బొటానికా

(3) స్పీషీస్ ప్లాంటారం (4) ఫ్లోరా సుయేసికా

**95.** 1735లో లినేయస్ వెలువరించిన గ్రంథమేది ?

(1) ఫండమెంటా బొటానికా (2) జెనీరా ప్లాంటాం

(3) ఫ్లొరా లాపొనికా (4) సిస్టమా నేచురా

**96.** అర్టెడి చేపల గురించి రాసిన గ్రంథాన్ని ఎవరు ప్రచురించారు ?

(1) స్మిత్ (2) జె.ఎఫ్. గ్రానోవియస్

(3) లినేయస్ (4) లినేయస్ భార్య

**97.** ప్రాచార్య పదవిని ఏ సంవత్సరంలో పొందాడు ?

(1) 1738 (2) 1737 (3) 1735 (4) 1741

**98.** ఫ్లోరా లాపోనికా గ్రంథం ఎప్పుడు వెలువడింది ?

(1) 1737 (2) 1741 (3) 1738 (4) 1758

**99.** లినేయస్ ఏ సంవత్సరంలో మరణించాడు ?

(1) 1751 (2) 1772 (3) 1778 (4) 1740

**సూచన : ఈ క్రింది పద్యభాగమును చదివి 100 నుండి 105 వరకు గల ప్రశ్నలకు సమాధానములు రాయండి.**

పొరిఁ బొరి భూతముల గుణో। త్కర మవిశేషాన్వితముగఁ గనుఁగొను సంవి
త్పర దుఃఖంబు సుఖముచే। విరియుఁ దరణిచేతఁ దమము విరిసిన భంగిన్.

**100.** ఈ పద్యంలోని అలంకారము :

(1) ఉపమ (2) అర్థాంతర న్యాసము

(3) నిదర్శనము (4) రూపకము

**101.** పద్యంలోని ఛందస్సు :

(1) ఉత్పలమాల (2) చంపకమాల (3) శార్దూలము (4) కందము

**102.** తరణి పదానికి అర్థము :

(1) చూపుడు వేలు (2) సూర్యుడు (3) సుఖము (4) స్త్రీ

**103.** 'విరియుఁ దరణి చేత దమము విరిసిన భంగిన్' పాదములో గురు లఘు క్రమము :

(1) IIU - IIU - IUI - IUI - UU (2) UII - IIU - IIII - IIII - UU

(3) UU - IUI - UII - UU - IIII (4) IIII - IIU - IIII - IIII - UU

104. 'తమము' అనగా :

(1) చీకటి (2) మిక్కిలి (3) తమకము (4) సుఖము

105. 'గుణోత్కరము'లోని సంధి :

(1) సవర్ణదీర్ఘ సంధి (2) వృద్ధి సంధి (3) యణాదేశ సంధి (4) గుణ సంధి

106. ఈ క్రింది వాక్యానికి సంబంధించిన ఏది సరైనది కాదు ?

రైమ్స్, పాటలు, ఉచ్చారణలు, అనేవి పిల్లలకు ఇందుకు మార్గాలు :

(1) పదాల్ని, వాక్య నిర్మాణాన్ని బట్టీపట్టేందుకు

(2) ఉచ్చారణను ఆచరించేందుకు

(3) వాక్యాల వ్యక్తీకరణను, రిథమ్‌ను పెంచేందుకు

(4) పదసంపతి విస్తృతపర్చుకోవటానికి

107. తరగతి గదిలో విద్యార్థుల ప్రాంతీయ భాషను ప్రోత్సహించన పద్ధతి ఏది ?

(1) భావ ప్రసార పద్ధతి (2) ప్రత్యక్ష పద్ధతి

(3) ఆడియోలింగ్వల్ పద్ధతి (4) సహజ పద్ధతి

108. ఈ క్రింది వాటిలో ఏది ప్రాథమిక స్థాయిలో లైబ్రరీ ఉపయోగించు కోవటం గురించి వాస్తవం కాదు ?

లైబ్రరీని కేవలం పుస్తకాలు నిల్వవుంచే స్థలంగా చూడకుండా, దానిని :

(1) పుస్తకాలలో నిమగ్నమవ్వటానికి ఉత్సాహపూరితమైన పరిసరం

(2) ఉపాధ్యాయులు ఇంకా పెద్దలు అధ్యయన ప్రవర్తన నమూనాను రూపొందించుకోవచ్చు.

(3) పుస్తకాన్ని బిగ్గరగా చదవటం అనేది లైబ్రరీలో సాధ్యపడుతుంది.

(4) అభ్యాసకుల్ని పిల్లల సాహిత్యనికి సంబంధించిన అనేక ప్రక్రియలను తెలుసుకునేటట్లు చేయవచ్చు.

109. అక్షరాలకు, శబ్దాలకు మధ్య సంబంధాన్ని నొక్కి చెప్పే అక్షరాస్యత బోధన :

(1) వ్యాకరణ అనువాద (2) సందర్భ పద్ధతి

(3) ఫొనిక్ బోధన (4) సమగ్ర బోధన మార్గం/పద్ధతి

110. "కచ్చితంగా వుండటం కోసం నేను చేసిన పనిని చివరి సారి మళ్లీ సరి చేసుకుంటాను", అని ఒక 5వ తరగతి విద్యార్థి అంటాడు. ఈ సందర్భంలో లేఖనానికి సంబంధించి ఆ విద్యార్థి ఏ దశలో వున్నాడు ?

(1) తిరిగి రాసే దశ (2) ప్రూఫ్ రీడింగ్

(3) సమవుజ్జీ మూల్యాంకనం (4) రాసే దశ

**111.** ఒక మూడవ తరగతి ఉపాధ్యాయురాలు తన తరగతి గదిలో 'రీడింగ్ కార్నర్' నెలకొల్పాలనుకుంటుంది. పిల్లల పుస్తకాల ఎన్నిక గురించి ఇచ్చే అభిప్రాయాలలో అత్యంత ప్రధానంగా పరిగణనలోకి తీసుకోవాల్సిన ప్రశ్న :

(1) రాయబడిన పుస్తకాలు తరగతి గదిలో ఎక్కువ మంది పిల్లలు స్వతంత్రంగా చదువుకొగలిగే స్థాయిలో వున్నాయా ?

(2) ఆ పుస్తకాలు మూడవ తరగతి లక్ష్యాలను పరిగణలోని తీసుకున్నాయా ?

(3) ఆ పుస్తకాలు ఒకటి కంటే ఎక్కువ బోధన సందర్భాలకు సరిపోతాయా ?

(4) ఆ పుస్తక రచయిత లబ్ద ప్రతిష్టులా ? పిల్లల సాహిత్యంలో గౌరవం పొందినవాళ్ళా ?

**112.** నిజ జీవిత సందర్భాలలో భాషను ఉపయోగించటం అనే అభ్యాసకుడి ప్రధాన లక్ష్యం వైపు సిద్ధం చేసే పద్ధతి ఏది ?

(1) భావ ప్రసార పద్ధతి
(2) ప్రత్యక్ష పద్ధతి
(3) ఆడియో లింగ్వల్ పద్ధతి
(4) సహజ పద్ధతి

**113.** ఒక ఉపాధ్యాయురాలు తన మూడవ తరగతి విద్యార్థులను 'గలవా' అనే పదం వుపయోగించి తమ భాగస్వామిల్ని 5 ప్రశ్నలు అడగమంటుంది. ఉదాహరణకు, "ఈత వేయిగలవా?" ఈ తరహా కార్యకలాపం ఎందుకంటే –

(1) నియంత్రిత మౌఖిక అభ్యసనం
(2) స్వేచ్ఛాయుత భాషణం
(3) ఉదాసీన శ్రవణం
(4) మౌఖిక ధారాళత అభ్యసనం

**114.** వ్యాకరణం శక్తివంతంగా చెప్పటంలో ఈ క్రింది వాటిలో ఏది సరైనది కాదు ?

(1) అవసరమైన వ్యాకరణ సూత్రాలను వెలికి తీయటం

(2) భావ ప్రసారంలో అభ్యసనాన్ని అందిచటం

(3) వ్యాకరణాన్ని సూత్రాలు బట్టీపట్టటం నేర్చుకోవటం

(4) నమ్మదగిన సమాచారాన్ని సమర్థించటం

**115.** ఒక ఉపాధ్యాయుడు తన రెండవ తరగతి విద్యార్థుల కోసం అనేక రకాల బోధన అభ్యసన సామగ్రిని ప్రోగు చేయాలని ప్రణాళిక వేసుకుంటున్నాడు. ఈ క్రింది వాటిలో ఈ పై ప్రయత్నానికి ఉపకరించని ప్రమాణం ఏది ?

(1) ఎన్నిక చేసే సామగ్రి విద్యార్థులు ఆసక్తితో శోధించటానికి, ప్రయోగం చేయటానికి సరిపొయినన్ని అవకాశాలు కల్పించాలి.

(2) ఎన్నిక చేసే సామగ్రి ప్రాంతీయ తయారిలు, ప్రాంతీయంగా అందుబాటులోవుండేదయి వుండాలి. అందువల్ల ఆ సామగ్రిని మార్చుకోవటం సులభతరమవుతుంది.

(3) ఎన్నిక చేసే సామగ్రి పిల్లల చేత చేయబడినదయి వుండాలి, జారిపోకుండా వుండేందుకు కొంత గరుకుదనం కలిగి వుండాలి.

(4) ఎన్నిక చేసే సామగ్రి అకర్షణీయంగాను, ఆ వయస్సు పిల్లలు ఉపయోగించటానికి సురక్షితంగానూ వుండాలి.

**116.** ఒక ఉపాధ్యాయుడు తన అభ్యాసకుల్ని తమ వర్క్ పుస్తకాలు మార్చుకొమ్మని, ఆ తరువాత తమ భాగస్వాములు రాసినదానిని పరిశీలించమని అడుగుతాడు. ఈ కార్యకలాప లక్ష్యం :

(1) కొత్త పద సంపదను ఇవ్వడంలో అభ్యాసం చేయించటం

(2) నిర్మాణాలకు సంబంధించి నియంత్రిత అభ్యసనం ఇవ్వటం

(3) సమవుజ్జీ సరిదిద్దటాన్ని అభివృద్ధి చేయటం

(4) విస్తృత అధ్యయనంలో అభ్యసనం చేయించటం

**117.** ప్రారంభ దశలో పిల్లలు ఈ సందర్భంలో ఎక్కువగా నేర్చుకోవటంలో ఎక్కువగా నిమగ్నమవుతారు :

(1) వాళ్ళు అనేక ఇంద్రియాలను ఉపయోగిస్తారు, ఉత్సాహంగా చేతులు వ్యాపుతారు.

(2) వాళ్ళ మళ్ళీ మళ్ళీ తమ నోటు పుస్తకాలలో అక్షరాలు గుర్తిస్తారు, రాస్తారు.

(3) దృష్టంతా కేవలం మాటలు నైపుణ్యాలు పెంపొందించు కోవటం మీదనే వుంటుంది.

(4) ఉపాధ్యాయులు చెప్పిన తరువాత వాళ్ళు రైమ్స్ పాడతారు.

**118.** ప్రాథమిక దశలో వాచక పుస్తక రూపకల్పనకు ఈ క్రింది వాటిలో ఏది సూత్రం కాదు ?

(1) సమర్పణ సూత్రం (Presentation principle)

(2) నిర్దిష్ట సూత్రం

(3) సాంకేతిక సూత్రం

(4) పాఠ్య ప్రణాళిక సూత్రం

**119.** ప్రతి విద్యార్థి సామర్థ్యాల సాధనకు జాతీయ కరిక్యులమ్ ఫ్రేమ్‌వర్క్‌లో చూపించినట్లుగా కలుపుకు పోయే, ఆహ్వానించదగిన, ఉత్సాహపూరిత వాతావరణం ఈ విధంగా సాధించవచ్చు :

(1) ప్రధానంగా అభ్యాసకుల మంచి ఆరోగ్యం మీద, సంక్షేమం మీద దృష్టి పెట్టడం.

(2) పిల్లల పనులను అభివృద్ధికి సంబంధించిన అనేక రంగాలలో ప్రదర్శించటం.

(3) తరగతి గదుల్ని రంగురంగుల అలంకరించటం.

(4) ఇండోర్ కార్యకలాపాలు నిర్వహిస్తూ, మండే ఎండలో బయట ఆ కార్యకలాపాలను జరపకపోవటం.

**120.** అక్షరాస్యత సముపార్జనకు ఈ క్రింది వాటిలో దేని మీద ప్రావీణ్యత కలిగి వుండాలి ?

(1) సైట్ పద సంపద మరియు ధారాళత (2) డీకోడింగ్ మరియు భాషావగాహన

(3) కచ్చితత్వం మరియు శాబ్దిక అవగాహన (4) శబ్ద ప్రబంధ స్పృహ, ధారాళత

Prepp
Your Personal Exams Guide

**అభ్యర్థులు తెలుగును భాష-II గా ఎంచుకుని వున్నట్లయితే భాగము-V లోని (ప్రశ్న సంఖ్య 121 - 150 లకు) సమాధానాలు రాయాలి.**

Candidates should attempt the questions from **Part-V (Q.No. 121-150)**, if they have opted **TELUGU** as **Language-II** only.

**PART-V**
**LANGUAGE-II**
**Telugu**

| |
|---|
| **అభ్యర్థులు తెలుగును భాష-II గా ఎంచుకుని వున్నట్లయితే భాగము-V లోని (ప్రశ్న సంఖ్య 121 - 150 లకు) సమాధానాలు రాయాలి.** |

**సూచన : ఈ క్రింది ఇవ్వబడిన వ్యాసభాగమును చదివి 121 నుండి 128 వరకు గల ప్రశ్నలకు సమాధానములు రాయండి :**

సంస్కృత నాటక కవులలో మనకిప్పుడు లభించు చారిత్రకాధారములను బట్టి, అతి ప్రాచీనుడు హర్షుడు. ఇతడు క్రీస్తుకు పూర్వము 6వ శతాబ్దివాడని చెప్పబడుచున్నది. ఇతడు భరతమునినాట్యశాస్త్రమునకు వ్యాఖ్యానమును, కొన్ని రూపకములను రచించినాడు. సుబంధుమహా కవి క్రీ.పూ. 3వ శతాబ్దివాడు. ఇతడు వాసవదత్త కథను నాటకముగా తొట్ట తొలుతరచించెను. ఇతను దండివామన, అభినవగుప్తాదులను స్మరించినారు. ఆ తరువాతివారు 'రామిల, సోమిల' అను సోదరకవు లిరువురు. వీరు శూద్రకథను నాటకముగా రచించినారు. క్రీస్తు పూర్వము 3వ శతాబ్దిలో భాస మహాకవి వెలసెను. ఇతనిని కాళిదాసాదులు స్మరించిరి. అతడు అనేక నాటకములు రచించెను. అందులో 12 రూపకములను మాత్రము ఈ శతాబ్ది ఆదిలో తిరువనంతపురములో శ్రీ గణపతిశాస్త్రిగారు కనుగొని ప్రకటించినారు. ఇపుడు లభించు సంస్కృత నాటకములలో భాసునివే మొదటిని. భాసుని నాటకములు చిన్నచిన్న విగనుండి అతి మనోహరముగ నుండును.

భాసుని తరువాత కొందరు నాటకకర్తలు వెలసిరి. కాని వారిలో సుప్రఖ్యాతుడు కాళిదాస మహాకవి. ఇతడు క్రీ.శ. తొలి శతాబ్దివాడని పలువురు భావించుచున్నారు. రఘువంశాది కావ్యములను రచించిన తరువాత మాళవికాగ్నిమిత్ర, విక్రమోర్వశీయ, శాకుంతల నాటకములను రచించెను. సంస్కృత నాటక కళకు ప్రపంచ ప్రఖ్యాతిని సంతరించినవి యితని నాటకములే. అందు అభిజ్ఞాన శాకుంతలము ప్రధానము.

ఆ తరువాతివాడు శూద్రక మహాకవి. ఇతడు కూడ మొదటి శతాబ్దివాడని అందురు. మృచ్ఛకటికమును రచించెను. ఇది అత్యుత్తమ సాంఘిక నాటకము, సంస్కృతములో సాంఘిక నాటకములు అరుదు. ఇది భారతీయ భాషా సాంఘిక నాటకములలోనే అగ్రగణ్య మనవచ్చును.

క్రీ.శ. 2వ శతాబ్దినాడు అశ్వఘోషుడను బౌద్ధ కవి సారిపుత్రనాటకమును రచించెను. ఇతని కావ్యములు బుద్ధచరితాదులు సుప్రసిద్ధములు.

క్రీ.శ. 5వ శతాబ్దిలో ధీరనాగుడు ఉత్తరరామాయణ కథను "కుందమాల" అను నాటకముగా రచియించినాడు. భవభూతికి పూర్వమే ఉత్తరరామాయణ కథను నాటకముగా రచించినవాడీకవి. "కౌముదీ మహోత్సవ" నాటకకర్త్రి 'విజ్జిక' ఒక రాణి. ఈతని నాటకము కడుమనోహరము.

విశాఖదత్తుడు ముద్రారాక్షస నాటకకర్త. ఇతడు రాజకవి కనుక రాజనీతి ప్రధానమైన చంద్రగుప్త చాణక్యుల కథను నాటకముగా రచించెను. రాజకీయ తంత్రములన్నియు ఇందు తీర్చిదిద్దబడినవి. ఇదియొక చరిత్రాత్మక నాటకము. విశాఖదత్తుడు కడు ప్రతిభాశాలియని ఈ నాటకము వలన తెలియును. సంస్కృత నాటక చక్రములో దీనికి ఇది యేసాటి. శృంగారరసము కానరాని నాటక మిది యొక్కటియే యనవచ్చును. విశాఖదత్తుడు 5వ శతాబ్దివాడు. ఆ శతాబ్దిలోనే విశాఖదేవుడను నాటకకర్త వెలసెను. అతడు 'దేవచంద్ర గుప్త' నాటకమును రచించెను.

శ్రీహర్షుడను రాజకవి 7వ శతాబ్ది ఆదిభాగమున వెలసెను. బాణుడు, మయూరుడు, దివాకరుడు (ఇతడు చండాలుడు) కవులకితడాశ్రయమిచ్చెను. "ప్రియ దర్శిక, రత్నావళి, నాగానందము" అను మూడు రూపకముల నితడు రచియించెను. ఇతడు బౌద్ధుడు. ఆ శతాబ్దిలోనే భట్టనారాయణుడు వేణీసంహారమును రచియించెను. ఇది భారత యుద్ధమునకు సంబంధించిన కథ. ఈ నాటకములో నాటక లక్షణములన్నియు ప్రాయ:నిరూపింపబడినవి. ఇది నాటక లక్షణములకు ఉదాహరణముగా శాస్త్రజ్ఞులు గ్రహింతురు.

8వ శతాబ్దిలో భవభూతి మహాకవి వర్ధిల్లినాడు. ఇతడు ఆంధ్రుడను ప్రతీతికలదు. కుమారిలభట్టుకు శిష్యుడని కూడ ఇతనికి ఖ్యాతికలదు. "మాలతీమాధవము, మహావీర చరితము, ఉత్తర రామచరితము" అను మూడు రూపకముల నితడు రచియించి తన కీర్తిని ఆజరామర మొనర్చెను. యశోవర్మ రామాభ్యుదయ నాటకమును రచించినట్లు తెలియుచున్నది, కాని అది లభించుటలేదు.

రాజశేఖరకవి గొప్ప అలంకారికుడు. "కావ్యమీమాంస"ను రచించెను. ఇతని నాటకములలో 4 మాత్ర మిప్పుడు లభించుచున్నవి. అవి (1) బాల రామాయణము (2) బాల భారతము (3) విద్ధసాల భంజిక (4) కర్పూరమంజరి ఇతడు 10వ శతాబ్దివాడు. ఇతని కాలములలో "భీమదేవ, మాత్రరాజ, శక్తిభద్ర" కవులు నాటకకర్తలై వెలసినారు.

**121.** భవభూతి ఏ శతాబ్దం వాడు :

(1) 7వ శతాబ్ది (2) 5వ శతాబ్ది (3) క్రీ.శ. 2వ శతాబ్ది (4) 8వ శతాబ్ది

**122.** కుందమాల నాటక కర్త :

(1) సోమిల (2) ధీరనాగుడు (3) అశ్వఘోషుడు (4) విశాఖదత్తుడు

**123.** ముద్రారాక్షస నాటక కర్త :

(1) గణపతిశాస్త్రి (2) రామిల (3) సుబంధు మహాకవి (4) విశాఖదత్తుడు

**124.** భాస మహాకవి ఏ శతాబ్దంవాడు ?

(1) క్రీ.శ. 2వ శతాబ్ది (2) క్రీ.శ. 5వ శతాబ్ది

(3) క్రీ.శ. తొలి శతాబ్ది (4) క్రీ.పూ. 3వ శతాబ్ది

**125.** కావ్యమీమాంసకర్త :

(1) శ్రీహర్షుడు (2) భవభూతి (3) యశోవర్మ (4) రాజశేఖర కవి

**126.** సారిపుత్ర నాటకము రచించినది :

(1) భాసుడు (2) శూద్రకుడు (3) రామిల (4) అశ్వఘోషుడు

**127.** నాగానందము ఎవరి రచన ?

(1) శ్రీహర్షుడు (2) విశాఖదత్తుడు (3) భాసుడు (4) భవభూతి

**128.** 'మృచ్ఛకటకము' ఎవరి రచన :

(1) శూద్రకుడు (2) భాసుడు (3) ధీరనాగుడు (4) సుబంధు మహాకవి

**సూచన : ఈ క్రింది ఇవ్వబడిన వ్యాసభాగమును చదివి 129 నుండి 135 వరకు గల ప్రశ్నలకు సమాధానములు రాయండి.**

వీరేశలింగం పంతులుగారు, అనేక శాఖలందు విరివిగా రచనలుచేస్తూ, తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేయటానికి పూనుకొనే కాలానికి తెలుగుకి నాటక రచనకు ప్రాచుర్యం లేకపోయింది.

తెలుగులో అన్ని ప్రక్రియలనూ తీసుక రావాలని దృఢవ్రతులైనారు. అదే మన అదృష్టం. వెంటనే వారు సంగ్రహ వ్యాకరణాన్ని, ఆంగ్ల వ్యాకరణ మర్యాదానుసారిగా, రచించారు. ప్రౌఢమైన సాహిత్యవిమర్శను వెలయించారు. ఇంగ్లీషుకి ఆలివర్ గోల్డ్‌స్మిత్ కవీశ్వరుని వికార్ ఆఫ్ వేక్ ఫీల్డ్‌ను అనుసరించి రాజశేఖర చరిత్రను రచించారు.

పంతులుగారికి పుర్వం నాటక ప్రక్రియలో చెప్పుకోగదినంత కృషి చేసినవారు లేకపోయినందు వలనా, అట్టి కృషి కావించినవారు కొందరున్నా. ఆ కృషి లోకంలో బాగా తెలియక పోవడంవల్లనూ కాబోలు పంతులుగారు తమ స్వీయ చరిత్రలో, తెలుగులో మొదటి నాటకాన్ని నేనే రచించాను అని రాశారు.

పంతులుగారికి పూర్వం తెలుగు సాహిత్యంలో నాటక రచనయందు కృషిచేసిన వారు నలువురు మహనీయులున్నారు. వీరు నలుగురూ నాలుగు మార్గాలలో కృషి చేశారు. ఆయా మార్గములకు వారు ఆద్యులు. ఈ నాలుగు మార్గాలూ తరువాత వీరేశలింగం పంతులు గారు పరిపుష్టం చేశారు. కనుకనే ఈ నలుగురికన్నా, వీరేశలింగం పంతులుగారికి ప్రచారం వచ్చిందని చెప్పవచ్చును.

తెలుగులో మొట్టమొదటి నాటకాన్ని అంటే స్వతంత్ర రూపకాన్ని రచించినవారు శ్రీకోరాడ రామచంద్రశాస్త్రీగారని (18-6-1900) పరిశోధకులు నిర్ణయించారు. ఆ నాటకం పేరు మంజరీ మధుకరీయం, ఇతివృత్త నిర్మాణంలో విన్నాణం ఏమి లేకపోయినా ఆధునిక యుగాన వెలసిన ఆద్యరూపకము కాబట్టి శ్రీ రామచంద్రశాస్త్రిగారిని కీర్తించవలసిందే. అంక విభజన, నాటకాంగాలూ, అన్నీ పాటింపబడి. కల్పితమైన ఇతివృత్తంతో రచింపబడిన తెలుగు నాటకాలలో ఇదే మొట్టమొదటిది. శ్రీనాథుని వీధి నాటకమూ, తరువాత తంజావూరు నాయక రాజుల కాలంలో వెలసిన యక్షగానాలూ, రూపకాలూ, మంజరీ మధుకరీయం ప్రాముఖ్యాన్ని మరింత వృద్ధి చేస్తవే కాని తగ్గించలేవు. కనుక తొట్టతొలుతటి తెలుగు నాటకం అది పౌరాణిక లేక చారిత్రక కల్పితేతివృత్తమైనా, శ్రీ కోరాడ రామచంద్రశాస్త్రిగారిచే రచించబడ్డది అని తెలిసికోవచ్చు. శ్రీ రామచంద్రశాస్త్రిగారే మొట్టమొదటిసారిగా సంస్కృత నాటకాన్ని కూడా తెలుగులోకి అనువదించారని పరిశోధకులు నిర్ణయించారు. అట్లా సంస్కృతంలోంచి తెలుగులోకి వచ్చిన మొట్టమొదటి నాటకం వేణీసంహారం. శ్రీ రామచంద్రశాస్త్రిగారు 1860 సంవత్సర ప్రాంతంలో మంజరీ మధుకరీయాన్ని, 1870వ సంవత్సర ప్రాంతాలలో తొలి సంస్కృతానువాద నాటకమైన వేణీసంహారాన్ని వెలయింపజేసి ఉంటారని పరిశోధకులు నిర్ణయించారు.

వీరి తరువాత నాటక రచనలో కృషి చేసినవారు శ్రీ కొక్కొండ వేంకటరత్నం పంతులుగారూ, శ్రీమాన్ పరవస్తు వేంకటరంగాచార్లయ్య వార్లంగారూ ప్రముఖులు. శ్రీకొక్కొండ వేంకటరత్నము పంతులుగారు నరకాసుర విజయ వ్యాయోగమనే సంస్కృత రూపకాన్ని అనువదించి 1872వ సంవత్సరంలో ప్రకటించారు. వేంకటరత్నం పంతులవారికి పూర్వమే రామచంద్రశాస్త్రిగారు వేణీసంహారాన్ని అనువదించారని, శ్రీవావిలాల వాసుదేవశాస్త్రిగారు 1883వ సంవత్సరంలో ప్రకటించిన తమ ఉత్తరరామ చరిత్ర పీఠికలో స్పష్టంగా వ్రాశారు. కాబట్టి సంస్కృత నాటకాన్ని అనువదించిన వారిలో వేంకటరత్నం పంతులుగారికి ద్వితీయస్థానం లభిస్తున్నది. అయితే మొట్టమొదట ప్రచురింపబడిన సంస్కృత నాటకాను వాదం వేంకటరత్నం పంతులవారిదే. 1872వ

Prepp
Your Personal Exams Guide

సంవత్సర ప్రాంతాలలోనే వేంకటరంగాచార్లయ్యవార్లు గారు కూడా అభిజ్ఞాన శాకుంతలాన్ని అనువదించటానికి పూనుకొన్నారుట కాని, 1875 సంవత్సరంవరకూ వారి అనువాదం ప్రకటింపబడలేదు. 1875వ సంవత్సరంలో విశాఖ పట్టణం నుండి శ్రీ గూదూరి వేంకట కృష్ణారావు పంతులుగారి సంపాదకత్వాన వెలువడుతుండిన "సకల విద్యాభివర్ధిని" అనే పత్రికలో అభిజ్ఞాన శాకుంతలానువాదము యొక్క మూడంకాలు వెలువడ్డాయి. వీరేశలింగం పంతులుగారు కూడా ఈ సంవత్సరంలోనే అభిజ్ఞాన శాకుంతలాన్ని అనువదించటానికి పూనుకొన్నారు. కాని, 1880వ సంవత్సరం వరకూ, ఆ నాటకాన్ని పూర్తిచేసి ప్రకటించలేదు.

ఇక వీరేశలింగం పంతులుగారికి పూర్వమే ఆంగ్ల నాటకాలను తెలుగు చేసిన కీర్తి శ్రీ వావిలాల వాసుదేవ శాస్త్రిగారికే దక్కుతుంది. శ్రీవావిలాల వాసుదేవ శాస్త్రిగారు 1874వ సంవత్సరంలో Julius caeser నాటకాన్ని అనువదించి సీజరు చరిత్రము పేరున 1876వ సంవత్సరంలో ప్రకటించారు, ఈ సీజరు చరిత్రమంతా "మంజరీద్విపద"లో నడిపారు శ్రీవాసుదేవశాస్త్రిగారు. ఈ నాటకాన్ని సమీక్షిస్తూనాటి "వివేకవర్ధని" పత్రిక భారతీయ భాషలన్నిటా కూడా ఆంగ్ల నాటకాలను, దేశీయ భాషలోనికి అనువదించటంలో తొలుత ప్రయత్నం వాసుదేవశాస్త్రిగారిదే అని వారిని కొనియాడింది. ఈ విధంగా మొట్టమొదట ఆంగ్ల రూపకానువాదం 1874 వెలసి, 1876కి ప్రచురణ పొందింది. శ్రీ వాసుదేవశాస్త్రిగారు తదుపరి, నందక రాజ్యమను పేరున 1880వ సంవత్సరంలో ఒక సాంఘిక నాటకాన్ని కూడా ప్రచురించారు. ఈ నాటకాన్ని కూడా వారు పూర్తిగా తేటగీతి పద్యాలకిందనే రచించారు. కాబట్టి తొట్టతొలుతటి సాంఘిక నాటకాన్నీ, మొట్టమొదట పద్య నాటకాన్ని కూడా వాసుదేవశాస్త్రి గారే రచించారని చెప్పాలి. "నందక రాజ్య" స్వతంత్ర ఇతివృత్తము కలిగిన సాంఘిక నాటకము.

వీరేశలింగం పంతులుగారిపై వాసుదేవశాస్త్రిగారి ప్రభావం కలదని చెప్పవచ్చు.

**129.** సకల విద్యాభివర్ధిని పత్రికా సంపాదకులు :

(1) వావిలాల వాసుదేవశాస్త్రి  (2) కోరాడ రామచంద్రశాస్త్రి
(3) కొక్కొండ వేంకటరత్నం పంతులు  (4) గూదూరి వేంకట కృష్ణరావు

**130.** నందక రాజ్యం ప్రచురితమైన సంవత్సరం :

(1) 1876  (2) 1880  (3) 1872  (4) 1874

**131.** మంజరీ ద్విపదలో నటించిన రచన :

(1) సీజరు చరిత్రము  (2) నందక రాజ్యము  (3) వేణీ సంహారము  (4) మంజరీ మధుకరీయము

**132.** సీజరు చరిత్రము రచించినవారు :

(1) కొక్కొండ వేంకటరత్నం పంతులు  (2) కోరాడ రామచంద్ర శాస్త్రి
(3) వేంకట రంగాచార్లయ్యవారు  (4) వావిలాల వాసుదేవ శాస్త్రి

**133.** నరకాసుర వ్యాయోగాన్ని అనువదించినవారు :

(1) కొక్కొండ వేంకటరత్నం పంతులు  (2) కోరాడ రామచంద్రశాస్త్రి
(3) వేంకటరంగాచార్లయ్య  (4) పరవస్తు వేంకట రంగాచార్యులు

**134.** తెలుగులో స్వతంత్ర రూపకాన్ని రచించినవారు :

(1) కోరాడ రామచంద్ర శాస్త్రి (2) కొక్కొండ వేంకటరత్నం పంతులు

(3) వేంకట రంగాచార్యులు (4) వీరేశలింగం పంతులు

**135.** వీరేశలింగం పంతులుగారిపై వీరి ప్రభావం ఉంది :

(1) కోరాడ రామచంద్రశాస్త్రి (2) కొక్కొండ వేంకటరత్నం పంతులు

(3) వేంకటరంగాచార్యులు (4) వావిలాల వాసుదేవశాస్త్రి

**136.** ఈ విధంగా ఒక వ్యక్తి ద్వితీయ భాషను బాగా నేర్చుకోవచ్చు :

(1) వాళ్ళ సమాజంలో నిరంతరం స్థానికంగా మాట్లాడే వాళ్ళతో సంబంధం పెట్టుకున్నప్పుడు

(2) ఆడియో–లింగ్వల్ పద్ధతిలో లాగా సంభాషణలను పునరుచ్చారణ చేయటం, ఆచరించటం చేసినప్పుడు

(3) లక్ష్య భాషకు సంబంధించిన స్పీకింగ్ కోర్సులో చేరినప్పుడు

(4) తరగతి గదిలో నువ్వు వ్యాకరణం మీద దృష్టిపెట్టి ఉపాధ్యాయుడి నుంచి సహాయం తీసుకోగలిగినప్పుడు

**137.** పఠనంలో పెద్ద సవాలు ప్రేరణ పొందటం మరియు మంచి పిల్లల సాహిత్యం కనుగొనటం. ఈ సవాలును అధిగమించటానికి :

(1) ఇంట్లో ఒక చిన్న గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసేందుకు తల్లిదండ్రులను ప్రోత్సాహించాలి.

(2) పిల్లలను ప్రోత్సాహించి ఆసక్తిని కలిగించేందుకు సులువుగా అందుబాటులో వుండే పిల్లల సాహిత్యము.

(3) పాఠశాల అధికారులు పిల్లలలో ఆసక్తిని రేకెత్తించేందుకు వాళ్ళను పుస్తక ప్రదర్శనలకు తీసుకెళ్ళాలి.

(4) ఉపాధ్యాయులు తమ విద్యార్థులకు రోజు ఒక పుస్తకం చదవటం అనేది హోమ్‌వర్క్‌గా ఇవ్వాలి.

**138.** ఒక ఉపాధ్యాయుడు 5వ తరగతి విద్యార్థుల్ని ఒక కథ వేగవంతంగా చదివి, ఆ తరువాత నాలుగు బొమ్మలను ఒక క్రమంలో పెట్టమని అడుగుతాడు. ఈ కార్యకలాప ప్రయత్నం :

(1) సంగ్రహం కోసం చదవటంలో వాళ్ళకు తర్ఫీదు ఇవ్వటం

(2) ఒక ప్రత్యేక సమాచారం కోసం చదవటంలో వాళ్ళకు తర్ఫీదు ఇవ్వటం

(3) కథలోని కొత్త సంక్లిష్టమయిన పదాలను తిరిగి రాయటం

(4) బొమ్మల కార్డులను అమర్చటం

**139.** ప్రాథమిక స్థాయిలో పఠన నైపుణ్యాన్ని మూల్యాంకనం చేయటంలో ఒక భాషా ఉపాధ్యాయుడు ఎక్కువగా దృష్టి పెట్టాల్సింది :

(1) విరామ చిహ్నాన్ని వాడటం

(2) సరైన వేగంతో మాట్లాడటం

(3) అవగాహనతో చదవటం

(4) అక్షరములలోని అక్షరాలను గుర్తించటం

**140.** ఒక మంచి భాషణ కార్యకలంలో ఇది జరుగుతుంది :

(1) అభ్యాసకులు ఎక్కువగా వింటారు

(2) అభ్యాసకులు ఎక్కువగా మాట్లాడుతారు

(3) దాపరికం లేకుండా మాట్లాడే విద్యార్థుల సంఖ్య ఎక్కువ

(4) ఉపాధ్యాయులు ఎక్కువగా వివరిస్తారు

**141.** ప్రాథమిక దశలో మూల్యాంకన పరికరాలు, క్రమాలు ఈ విధంగా రూపొందించాలి :

(1) అవి విద్యార్థి యొక్క అభ్యసన అనుభవానికి సహజ విస్తరణ అవుతాయి

(2) అభ్యాసకుడి పురోభివృద్ధిని తరగతి గదిలో పూర్తిస్థాయి ప్రదర్శనతో వర్ణించాలి, విశ్లేషించాలి

(3) ఉపాధ్యాయుడు అందరి అభ్యాసకులు సాధించిన దానిని ఒకే పద్ధతితో మూల్యాంకనం చేయవచ్చు

(4) ప్రత్యక్ష పరీక్షలు అభ్యాసకులకు సరైనవి అవుతాయి

**142.** అచ్చు పుస్తకాలు, ఆడియో పుస్తకాలతో పాటు పిల్లల స్పర్శ సంబంధ సామర్థ్యాలను నిమగ్నం చేసే పుస్తకాలకు కూడా తరగతి గది బాగం కావాలి, ఎందుకంటే :

(1) అది ఉపాధ్యాయులు మూల్యాంకనానికి వివిధ రకాల పుస్తకాలు వాడటంలో స్వయం ప్రతిపత్తినిస్తుంది.

(2) అది విభిన్నమయిన అభ్యాసకులకు పుస్తకాలు మరింతగా అందుబాటులోకి తెస్తుంది.

(3) ఈ పుస్తకాలు ఉపాధ్యాయుడికిని ఎక్కువ భారం కావు.

(4) అది తరగతి గది వైవిధ్యాన్ని తీసుకువస్తుంది, పిల్లలు వైవిధ్యాన్ని ఇష్టపడతారు.

**143.** భాషాభ్యసనం అనేది పుట్టుకతో ప్రారంభమయి జీవితాంతం కొనసాగే తీవ్రమైన ఆచరణ :

ఈ పై ప్రకటను మీరు అంగీకరిస్తారా ? నిరాకరిస్తారా ?

(1) ఈ ప్రకటనను నేను అంగీకరించను

(2) ఈ ప్రకటను నేను పాక్షికంగా అంగీకరిస్తాను

(3) ఈ ప్రకటనను నేను పాక్షికంగా అంగీకరించను

(4) ఈ ప్రకటన నేను అంగీకరిస్తాను

**144.** అభ్యాసకులు వ్యాకరణ సూత్రాలను, పదజాలన్ని బట్టీ పడుతున్నారు. తమ మాతృభాషలో చాలా పని చేశారు. ఈ తరగతి గదిలో ఉపాధ్యాయురాలు ఉపయోగించిన పద్ధతి :

(1) సహజ పద్ధతి (2) భావ ప్రసార బోధన

(3) వ్యాకరణ అనువాదం (4) ప్రత్యక్ష పద్ధతి

**145.** పిల్లల జ్ఞానగ్రహణ అభివృద్ధి మరియు భాష :

(1) భాష మీద పట్టు సాధించే పరికరంతో వ్యక్తి పుడతాడు

(2) అభివృద్ధికి సంబంధం లేదు

(3) పిల్లలు పుట్టిని సంస్కృతి, కమ్యునిటీస్‌కు సంబంధించినది

(4) ప్రేరణ-ప్రతిస్పందన మరియు అనుకరణ క్రమాలపు లింకు సూత్రం

**146.** సంపూర్ణ భాషా పద్ధతి :

(1) నైపుణ్యాలు ఆధారిత (2) శబ్దాలను సమ్మిళితం చేయటం

(3) శబ్దం-ప్రతీక సంబంధాన్ని వుహించటం (4) అర్థం ఆధారిత

**147.** పిల్లలు తమ చుట్టువున్న రెండు భాషలు వింటూ వున్నట్లయితే జరిగేది :

(1) వాళ్ళు అనుకూల పరిస్థితిలో పెట్టబడతారు

(2) పెద్ద తేడా ఏమీవుండదు

(3) వాళ్ళు అవగాహనాలు గందరగోళపడతారు

(4) వాళ్ళు అననుకూల పరిస్థితిలో వుంచబడతారు

**148.** ఈ తరహా పఠ్యనానికి కొన్ని అభ్యసన లక్ష్యాలు, కార్యకలాపాలు వుంటాయి. అభ్యాసకులు వాచకాన్ని ఏకాగ్రతతో వివరంగా చదవాల్సి వుంటుంది. ఇది :

(1) తీవ్ర పఠనం (2) పర్యవేక్షిత పఠనం (3) సుఖ పఠనం (4) విస్తృత పఠనం

**149.** పాఠ్యాంశాన్ని మొదలు పెట్టేటప్పుడు ఉపాధ్యాయురాలు విద్యార్థులను బృందాలుగా విడగొట్టి వార్తాపత్రికలు వాళ్ళు చదివిన వ్యాసం గురించి మాట్లాడమని అడుగుతాడు. ఈ తరహా భాషణ కార్యకలాపం ఎందుకంటే :

(1) నియంత్రిత మౌఖిక అభ్యసనం (2) పర్యవేక్షక మౌఖిక అభ్యసనం

(3) క్రియాశీల శ్రవణం (4) మౌఖిక దారాళత అభ్యసనానికి

**150.** ఉపాధ్యాయులు ఇచ్చిన వాక్యాలను పునరుచ్చారణ చేయటం ద్వారా విద్యార్థులు భాషా పద్ధతుల్ని నేర్చుకుంటారు. వాళ్ళు పదబంధాలను బట్టీపట్టటం, ఉపాధ్యాయుల నుండి సానుకూల పద్ధతి గ్రహించటం అనేది వాళ్ళు ప్రత్యక్షంగ డ్రిల్లులు సరిగా ప్రదర్శించినప్పుడు పొందుతారు.

(1) భావ ప్రసార పద్ధతి (2) సంపూర్ణ భౌతిక స్పందన

(3) నిర్మాణవాద పద్ధతి (4) ఆడియోలింగ్వల్ పద్ధతి

- o O o -

SPACE FOR ROUGH WORK

Prepp
Your Personal Exams Guide

**క్రింది సూచనలను జాగ్రత్తగా చదవండి :**

1. వివిధ ప్రశ్నలకు సమాధానాలు ఎలా రాయలనేది మీకు ఇవ్వబడిన బుక్‌లెట్ లో వివరించటం జరిగింది. సమాధానాలు రాయటానికి ముందు జాగ్రత్తగా చదివి రాయండి.

2. ప్రతి ప్రశ్నకు నాలుగు జవాబులు ఇవ్వడమైనది. అందులో సరియైన జవాబును ఎన్నుకొని OMR జవాబు పత్రమందలి పేజీ-2 లో గల వృత్తాలలో ఒకదానిని మాత్రమే **నలుపు/నీలి బాల్ పెన్నుతో** నింపండి. ఒకసారి జవాబును ఎన్నుకొని వృత్తంలో నింపినచో దానిని మార్చుటకు వీలుండదు.

3. పరీక్షార్థి జవాబు పత్రాలను మడత పెట్టుటకాని, ఏ ఇతర గుర్తులు పెట్టుట కాని చేయరాదు. పరీక్షార్థి తన క్రమ సంఖ్యను కేటాయించిన స్థానంలో మాత్రమే రాయాలి. ఇంక ఎక్కడా రాయకూడదు.

4. పరీక్షా పుస్తకం మరియు జవాబు పత్రాలను తగు జాగ్రత్తగా ఉపయోగించండి. ఎందుకంటే ఎట్టి పరిస్థితులలోను (పరీక్షా పుస్తకం మరియు జవాబు పత్రంలో గల సంఖ్య లేదా సంకేతంలో తేడా ఉంటే తప్ప) ఇంకోసారి మార్చి ఇవ్వబడదు.

5. హాజరీ పత్రములో గల మరియు పరీక్షా పుస్తకం/జవాబు పత్రాలలో ఇవ్వబడిన సంకేతం (కోడ్) మరియు సంఖ్యలను సరిచూసుకొని తప్పు లేకుండా రాయండి.

6. OMR సమాధాన పత్రంలోని కోడెడ్ సమాచారాన్ని ఒక యంత్రం పరిశీలిస్తుంది. అందువల్ల ఏ సమాచారాన్ని అసమగ్రంగా వదిలి వేయవద్దు. అలాగే ఆ సమాచారం అడ్మిట్ కార్డులో ఇవ్వబడిన సమాచారానికి భిన్నంగా వుండకూడదు.

7. పరీక్షార్థి పరీక్ష జరుగు హాలు లేక గదిలోనికి, ప్రవేశ పత్రము తప్ప మరియు ఏ ఇతర పాఠ్యాంశాలకు సంబంధించిన ముద్రిత లేదా చేతివ్రాతతో కూడిన కాగితాలు, కాగితపు ముక్కలు తేరాదు. పేజర్, మొబైల్ ఫోను మరియు సాంకేతిక పరమైన ఏ వస్తువునూ తీసుకొని వెళ్ళుటకు మరియు ఉపయోగించుటకు అనుమతి లేదు.

8. పరీక్ష హాలు/గదిలలోకి నిషేధించబడిన మొబైల్ ఫోన్లు, వైర్‌లెస్ సమాచార పరికరాలు (అవి స్విచ్-ఆఫ్ చేసినా కూడా) తీసుకొని రాకూడదు. దీనిని అతిక్రమించటం అనేది పరీక్షలో అక్రమానికి పాల్పడటంగా పరిగణించబడుతుంది. అందుకు తగిన చర్య తీసుకొనబడుతుంది. ఆ చర్య పరీక్ష రద్దు చేయటం కూడా కావచ్చు.

9. గది పరీక్షా పర్యవేక్షకుడు, అనుమతి ప్రవేశపత్రాన్ని చూపమన్నపుడు పరీక్షార్థి తప్పక చూపించాలి.

10. కేంద్ర పరీక్షాధికారి లేదా పరీక్షా పర్యవేక్షకుని ప్రత్యేక అనుమతి లేనిదే పరీక్షార్థి, తను కూర్చున్న చోటు నుండి కదలకూడదు.

11. పరీక్షార్థి జవాబు పత్రాన్ని పూర్తిచేసి గది పరీక్షా పర్యవేక్షకునికి ఇచ్చి, రెండవసారి హాజరు పట్టీలో సంతకం చేసిన తరువాతనే, పరీక్షా గదిని విడిచి వెళ్ళాలి. రెండవసారి హాజరు పట్టీలో సంతకం చేయకుండా వెళ్ళిన, అతడు జవాబు పత్రాన్ని ఇవ్వనట్లుగా భావించడం జరుగుతుంది. లేదా అతడు అనుచిత పద్ధతిలో ప్రవర్తించినట్లుగా భావించడం జరుగుతుంది. హాజరు పత్రంలో కేటాయించిన స్థలంలోనే పరీక్షార్థులు తమ ఎడమచేతి బొటన వేలు ముద్రను వేయాలి.

12. ఎలక్ట్రానిక్/చేతితో ఉపయోగించు కాలిక్యులేటర్‌ను వాడుట నిషేధం.

13. బోర్డు విధించిన నియమ నిబంధనలకు అనువుగా పరీక్షార్థి పరీక్షా గదిలో మెలగవలసి ఉంటుంది. అనుచితంగా వర్తించిన వారిని శిక్షించు అధికారం బోర్డు నియమ నిబంధనలకు అనుగుణంగా ఉండును.

14. పరీక్షా పుస్తకం మరియు జవాబు పత్రాలలోని గల ఏ భాగాన్నీ ఎట్టి పరిస్థితుల లోనూ వేరు చేయకూడదు.

15. పరీక్షార్థి పరీక్ష పూర్తయిన తరువాత, గదిని విడిచి వెళ్ళుటకు పూర్వం జవాబు పత్రాన్ని హాలు/గది పరీక్షా నిరీక్షణాధికారికి తప్పక ఇవ్వాలి. పరీక్షార్థి తనతో పాటు ఈ పరీక్షా పుస్తకాన్ని తీసుకొని వెళ్ళవచ్చును.

Prepp
Your Personal Exams Guide

## निम्नलिखित निर्देशों को ध्यान से पढ़ें :

1. जिस प्रकार से विभिन्न प्रश्नों के उत्तर दिए जाने हैं उसका वर्णन परीक्षा पुस्तिका में किया गया है, जिसे आप प्रश्नों का उत्तर देने से पहले ध्यान से पढ़ लें।
2. प्रत्येक प्रश्न के लिए दिए गए चार विकल्पों में से सही उत्तर के लिए OMR उत्तर पत्र के **पृष्ठ-2** पर केवल एक वृत्त को ही पूरी तरह **नीले/काले बॉल पॉइन्ट पेन** से भरें। एक बार उत्तर अंकित करने के बाद उसे बदला नहीं जा सकता है।
3. परीक्षार्थी सुनिश्चित करें कि इस उत्तर पत्र को मोड़ा न जाए एवं उस पर कोई अन्य निशान न लगाएँ। परीक्षार्थी अपना अनुक्रमांक उत्तर-पत्र में निर्धारित स्थान के अतिरिक्त अन्यत्र न लिखें।
4. परीक्षा पुस्तिका एवं उत्तर पत्र का ध्यानपूर्वक प्रयोग करें, क्योंकि किसी भी परिस्थिति में (केवल परीक्षा पुस्तिका एवं उत्तर पत्र के कोड या संख्या में भिन्नता की स्थिति को छोड़कर) दूसरी परीक्षा पुस्तिका उपलब्ध नहीं करायी जाएगी।
5. परीक्षा पुस्तिका/उत्तर पत्र में दिए गए परीक्षा पुस्तिका कोड व संख्या को परीक्षार्थी सही तरीके से उपस्थिति-पत्र में लिखें।
6. OMR उत्तर पत्र में कोडित जानकारी को एक मशीन पढ़ेगी। इसलिए कोई भी सूचना अधूरी न छोड़ें और यह प्रवेश-पत्र में दी गई सूचना से भिन्न नहीं होनी चाहिए।
7. परीक्षार्थी द्वारा परीक्षा हॉल/कक्ष में प्रवेश-पत्र के सिवाय किसी प्रकार की पाठ्य-सामग्री, मुद्रित या हस्तलिखित, कागज़ की पर्चियाँ, पेजर, मोबाइल फोन, इलेक्ट्रॉनिक उपकरण या किसी अन्य प्रकार की सामग्री को ले जाने या उपयोग करने की अनुमति नहीं है।
8. मोबाइल फोन, बेतार संचार युक्तियाँ (स्विच ऑफ अवस्था में भी) और अन्य प्रतिबंधित वस्तुएँ परीक्षा हॉल/कक्ष में नहीं लाई जानी चाहिए। इस सूचना का पालन न होने पर इसे परीक्षा में अनुचित साधनों का प्रयोग माना जाएगा और परीक्षार्थी विरुद्ध कार्यवाही की जाएगी, परीक्षा रद्द करने सहित।
9. पूछे जाने पर प्रत्येक परीक्षार्थी, निरीक्षक को अपना प्रवेश-पत्र दिखाएँ।
10. केन्द्र अधीक्षक या निरीक्षक की विशेष अनुमति के बिना कोई परीक्षार्थी अपना स्थान न छोड़ें।
11. कार्यरत निरीक्षक को अपना उत्तर पत्र दिए बिना एवं उपस्थिति-पत्र पर दुबारा हस्ताक्षर किए बिना परीक्षार्थी परीक्षा हॉल/कक्ष नहीं छोड़ेंगे। यदि किसी परीक्षार्थी ने दूसरी बार उपस्थिति-पत्र पर हस्ताक्षर नहीं किए, तो यह माना जाएगा कि उसने उत्तर पत्र नहीं लौटाया है और यह अनुचित साधन का मामला माना जाएगा। **परीक्षार्थी अपने बाएँ हाथ के अंगूठे का निशान उपस्थिति-पत्र में दिए गए स्थान पर अवश्य लगाएँ।**
12. इलेक्ट्रॉनिक/हस्तचालित परिकलक का उपयोग वर्जित है।
13. परीक्षा हॉल/कक्ष में आचरण के लिए परीक्षार्थी परीक्षण संस्था के सभी नियमों एवं विनियमों द्वारा नियमित हैं। अनुचित साधनों के सभी मामलों का फैसला परीक्षण संस्था के नियमों एवं विनियमों के अनुसार होगा।
14. किसी भी परिस्थिति में परीक्षा पुस्तिका और उत्तर पत्र का कोई भाग अलग न करें।
15. **परीक्षा सम्पन्न होने पर, परीक्षार्थी हॉल/कक्ष छोड़ने से पूर्व उत्तर पत्र निरीक्षक को अवश्य सौंप दें।** ***परीक्षार्थी अपने साथ इस परीक्षा पुस्तिका को ले जा सकते हैं।***

## READ THE FOLLOWING INSTRUCTIONS CAREFULLY :

1. The manner in which the different questions are to be answered has been explained in the Test Booklet which you should read carefully before actually answering the questions.
2. Out of the four alternatives for each question, only one circle for the correct answer is to be darkened completely with **Blue / Black Ball Point Pen** on **Side-2** of the OMR Answer Sheet. The answer once marked is not liable to be changed.
3. The candidates should ensure that the Answer Sheet is not folded. Do not make any stray marks on the Answer Sheet. Do not write your Roll No. anywhere else except in the specified space in the Answer Sheet.
4. Handle the Test Booklet and Answer Sheet with care, as under no circumstances (except for discrepancy in Test Booklet Code or Number and Answer Sheet Code or Number), another set will be provided.
5. The candidates will write the correct Test Booklet Code and Number as given in the Test Booklet/Answer Sheet in the Attendance Sheet.
6. A machine will read the coded information in the OMR Answer Sheet. Hence, no information should be left incomplete and it should not be different from the information given in the Admit Card.
7. Candidates are not allowed to carry any textual material, printed or written, bits of papers, pager, mobile phone, electronic device or any other material except the Admit Card inside the examination hall/room.
8. Mobile phones, wireless communication devices (even in switched off mode) and the other banned items should not be brought in the examination halls/rooms. Failing to comply with this instruction, it will be considered as using unfair means in the examination and action will be taken against the candidate including cancellation of examination.
9. Each candidate must show on demand his/her Admit Card to the Invigilator.
10. No candidate, without special permission of the Centre Superintendent or Invigilator, should leave his/her seat.
11. The candidates should not leave the Examination Hall/Room without handing over their Answer Sheet to the Invigilator on duty and sign the Attendance Sheet twice. Cases where candidate has not signed the Attendance Sheet second time will be deemed not to have handed over the Answer Sheet and dealt with as an unfair means case. **The candidates are also required to put their left hand THUMB impression in the space provided in the Attendance Sheet.**
12. Use of Electronic/Manual Calculator is prohibited.
13. The candidates are governed by all Rules and Regulations of the Examining Body with regard to their conduct in the Examination Hall/Room. All cases of unfair means will be dealt with as per Rules and Regulations of the Examining Body.
14. No part of the Test Booklet and Answer Sheet shall be detached under any circumstances.
15. **On completion of the test, the candidate must hand over the Answer Sheet to the Invigilator in the Hall / Room.** ***The candidates are allowed to take away this Test Booklet with them.***